75)సామంతం/యదుకులకాంభోజి

ప|| చెల్లబో తియ్యనినోర జేదేటికి యీ-|పల్లదపుగోరికలపాలు సేయనేమో ||

చ|| ఆసలకు నాదేహ మమ్ముకొంటి వింటింట|దాసునుగా నాపాలిదైవమా నీవు|
పోనరించి భూమిలోన బుట్టించి రక్షించి|యీసులేక భంగపెట్టు టిది గొంత వలెనా ||

చ|| పామరపుటింద్రియాలబారి దోసితివి నన్ను|దామెనకట్టుగా గట్టి తత్వమా నీవు|
దోమటి నామతిలోన దోడునీడవై యుండి|పామేటి సుఖములనే భ్రమయించవలెనా ||

చ|| గక్కన నింతట నన్ను గరుణించితివి నేడు|మొక్కితి శ్రీవెంకటాద్రిమూలమా నీకు|
దిక్కుదెసవై నాకు దేవుడవై యేలికవు|చొక్కి నామన సింత సోదించవలెనా ||